# శ్రీకాళహస్తిలో కలంకారీకి బంగారు భవిష్యత్ మధ్యవర్తుల్లేకుండా నేరుగా అమ్ముకునే వేదిక ప్రకటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





**– మీ ఉత్పత్తులు మీరే అమ్ముకోండి**

**శ్రీకాళహస్తి, నవంబర్ 20, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో సంప్రదాయ కళలకు కొత్త ఊపునిచ్చే విధంగా, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. టూరిజం ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న హస్తకళ కేంద్రంలో, కళాకారులు తమ ఉత్పత్తులను దళారుల జోక్యం లేకుండా నేరుగా విక్రయించుకునే సౌకర్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో ముఖ్య ఆకర్షణగా నిలుస్తుంది శ్రీకాళహస్తి ప్రాంతానికి ప్రపంచ ప్రఖ్యాతి తీసుకొచ్చిన కలంకారీ కళకు ప్రాధాన్య స్థానాన్ని ఇవ్వడం."దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కలంకారీ కళాకారులు తమ ఉత్పత్తులకు సరైన ధర దొరకాలని, మధ్యవర్తుల కారణంగా కలిగే నష్టాన్ని పూర్తిగా తొలగించాలని" ఎమ్మెల్యే గారు స్పష్టంచేశారు.కొత్త హస్తకళ భవనంలో 10 ప్రత్యేక గదులు కలంకారి, చేనేత, కోయ బొమ్మలు, ఇతర చేతివృత్తుల కళాకారుల కోసం కేటాయించనున్నట్లు చెప్పారు.కలంకారీ కళాకారుల కోసం 'డైరెక్ట్ సేల్స్' మార్గం కలంకారీ వస్త్రాలు దేశ విదేశాల్లో భారీ డిమాండ్ ఉన్నప్పటికీ, స్థానిక కళాకారులు అందుకునే లాభం మాత్రం చాలా తక్కువగా ఉండటం పెద్ద సమస్య.ఈ నేపథ్యంలో

**కొత్త వ్యవస్థ కళాకారులకు నేరుగా లాభం చేకూర్చేలా రూపుదిద్దుకుంటోంది:**

కళాకారులే స్వయంగా తమ కలంకారీ ఉత్పత్తులు విక్రయించే అవకాశం మధ్యవర్తులు, దళారీ వ్యవస్థ పూర్తిగా తొలగింపు కళాకారులే తమ ధరలు నిర్ణయించుకునే స్వేచ్ఛ కలంకారీ ప్రాముఖ్యతను ఎత్తి చూపే ప్రత్యేక ప్రదర్శన/విక్రయ వేదిక చేతిపని, నేచురల్ డైస్‌తో తయారయ్యే ఈ పురాతన కళను ప్రభుత్వ స్థాయిలో ప్రోత్సహించడం ప్రాంతీయ అభివృద్ధికి కీలకం అని అధికారులు భావిస్తున్నారు.కళాకారులకు ఎమ్మెల్యే హామీలు

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్న ముఖ్య అంశాలు:**

హస్తకళ భవనంలో 10 రూముల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి కళాకారులకే కేటాయింపు డైరెక్ట్ సేల్స్ మోడల్ ద్వారా కళాకారుల ఆదాయం పెంచే చర్యలు కలంకారీ, చేనేత, కోయ బొమ్మలు వంటి సంప్రదాయ కళలకు శాశ్వత విక్రయ వేదిక స్థానిక కళలకు మార్కెట్‌ను విస్తరించే కార్యక్రమాలు, ప్రోత్సాహక చర్యలు

స్థానిక కళల పునరుజ్జీవనానికి మార్గదర్శక నిర్ణయం

**ఈ నిర్ణయంతో:**

కలంకారీ కళాకారులకు న్యాయమైన ధర, స్థిరమైన ఆదాయం శ్రీకాళహస్తి హస్తకళలకు పెరుగుతున్న గుర్తింపు యువతలో చేతివృత్తులపై ఆసక్తి పెరుగుదలచిన్న పెద్ద కళాకారులకు ఒకే వేదికలో విక్రయ అవకాశాలుపలువురు కళాకారులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ,"ఇది మా కళకు వచ్చిన భారీ గౌరవం మా కుటుంబాలకి కొత్త ఆశ" అని పేర్కొన్నారు

# శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రంగినేని చెంచయ్య నాయుడు నియామకం

**– విధేయతకు పట్టం కట్టిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, నవంబర్ 20, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రంగినేని చెంచయ్య నాయుడు నియమితులయ్యారు. 20 మంది సభ్యులతో కూడిన నియామకాన్ని వ్యవసాయ శాఖ గురువారం విడుదల చేసింది. గతంలో కూడా చెంచయ్య నాయుడు ఇదే పదవిలో సేవలందించిన సంగతి తెలిసిందే.అదేవిధంగా, మార్కెట్ కమిటీ వైస్-చైర్మన్‌గా ఎం. గంగిరెడ్డి నియమించబడ్డారు.కమిటీ సభ్యులుగా సామ అంకయ్య, కే. మాధవరెడ్డి, దాసరి చలపతి, ఎర్రి రమేష్, వై. చంద్రావతి, కే. భాగ్యలక్ష్మి, ఏ. రేష్మ, గాలి భూలక్ష్మి, కంద్రిగ జయకుమారి, ఎం. సునీత, షేక్ మహమ్మద్ షఫీ, మండల యానాదయ్య, షేక్ అమీదా తదితరులు నియమించబడ్డారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన చెంచయ్య నాయుడుకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్, సభ్యులకు ఘన సత్కారం



**శ్రీకాళహస్తి, నవంబర్ 20, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి ఆలయ దేవస్థాన పాలకమండలి నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్,సభ్యులు దండి రాఘవయ్య, కోలా వైశాలి, పగడాల మురళి, జి. గోపీనాథ్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం భక్తి%-%భావాలతో, స్థానిక ప్రముఖుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా పల్లమాల సుధాకర్ మాట్లాడుతూ "శ్రీకాళహస్తి దేవస్థానం అభివృద్ధికి కొత్త పాలకమండలి చేపట్టిన బాధ్యతలు ఎంతో శుభపరిణామానికి నాంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, దేవస్థానం సేవలో పారదర్శకత, ఆలయ సంప్రదాయాల పరిరక్షణఈ మూడు అంశాలను అత్యున్నతంగా తీసుకుని ముందుకు సాగాలి. నేను ఎల్లప్పుడూ దేవస్థానం అభివృద్ధిలో భాగస్వామిగా నిలుస్తాను" అని పేర్కొన్నారు.పాలకమండలి సభ్యులు తమపై చూపిన ఆత్మీయ సత్కారానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జైబాబు, పగడాల ప్రతాప్, పగడాల సుధాకర్, ఉత్తరాది రాధాకృష్ణ, చంద్రశేఖర్, పసుపులేటి నవీన్, ముచ్చేలి నారాయణ, సిద్దులు ప్రసాద్, శ్రీపురం సుధాకర్, మైసూరు కవిత, కంధాడు సుధాకర్, గుళ్లూరు ధాము రాయల్, ఈగ బాలాజీ, గుళ్లూరు మేఘవర్ణం, కొట్టే శరవణ, సాగి సతీష్, బొక్కిసం ముని సుబ్బయ్య, ఉప్పు కృష్ణయ్య, కొన్నలి రమేష్, బ్యాంకు వెంకటేశ్వరులు, గోపి, కిషోర్, నరేంద్ర, ప్రసాద్, ఓలా బాబు, నరసయ్య, చందలూరు సుధాకర్, బాలాజీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త పాలకమండలి అధ్యక్షులు, సభ్యులను అభినందించారు.

# శ్రీకాళహస్తి అన్నా క్యాంటీన్లలో భోజన నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





**శ్రీకాళహస్తి, నవంబర్ 20, గాయత్రీ వార్తలు : రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న అన్నా క్యాంటీన్లను శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వయంగా సందర్శించి భోజన నాణ్యత, నిర్వహణ సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.క్యాంటీన్‌లలో అందిస్తున్న అన్నపానీయాల రుచి, పరిశుభ్రతపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, అవసరమైతే మరింత మెరుగులు దిద్దేందుకు అధికారులకు సూచనలు ఇచ్చారు.ప్రజలకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశగా నిరంతర పరిశీలనలు కొనసాగుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు , తోట్టెం బెడు ఇంచార్జ్ ముని రాజా నాయుడు,వినయ్,దుర్గ, కరీమ్,షైక్ బషీర్,అస్మాత్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# జ్ఞాన నిలయంగా గ్రంథాలయాల ప్రాధాన్యం పీ. సురేంద్రనాథ్ సందేశం

**తొట్టంబేడు,నవంబర్ 20, గాయత్రీ వార్తలు : రిపోర్టర్ : రంజిత్**

తొట్టంబేడు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని బహుమతుల ప్రధానోత్సవం జరిపారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం మరియు మ్యూజికల్ చైర్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. సురేంద్రనాథ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా మెడల్స్, జాతీయ ప్రముఖులపై పుస్తకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పి. సురేంద్రనాథ్



మాట్లాడుతు"గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జనకు నిలయాలు. ఒక మంచి పుస్తకం వంద మంది మంచి స్నేహితులతో సమానం. యువత గ్రంథాలయాలను సమర్థవంతంగా వినియోగించుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలి" అని సూచించారు.గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ, "తల్లిదండ్రులు పిల్లలకు గ్రంథాలయ సభ్యత్వం తీసుకొని, చిన్ననాటి నుంచే పుస్తకాల పట్ల ఆసక్తి పెంపొందేలా ప్రోత్సహించాలి" అన్నారు.కార్యక్రమంలో గర్ల్స్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం. జయసుధ, రీడర్స్ క్లబ్ సభ్యులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా 100వ జయంతి శతమానోత్సవాల్లో భాగంగా మునగచర్లలో ఉచిత పశువైద్య శిబిరం

**గాయత్రీ వార్తల్ నందిగామ**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 100వ జన్మదినోత్సవ శతమానోత్సవాలను పురస్కరించుకుని నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో గురువారం నాడు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు సత్యసాయి సేవాస్ఫూర్తితో సేవా కమిటీ నందిగామ వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు గ్రామంలోని రైతులు పశుపోషకులకు మేలుచేసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరంలో చిన్నపెద్ద పశువులకు ఉచిత వైద్య సేవలు టీకాలు పోషకాహార సలహాలు పశు సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడాయి శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సేవా సమితి సభ్యులు గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ సత్యసాయి బాబా సేవా తత్వం సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకం ఆయన శతజయంతి సందర్భంలో ప్రజలకు రైతులకు ఉపయోగపడే విధంగా నిర్వహిస్తున్న ఈ పశువైద్య శిబిరం నిజమైన సేవా కార్యక్రమం పశుసంపద అభివృద్ధి వ్యవసాయ కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది ప్రభుత్వం కూడా రైతులకు అవసరమైన అన్ని విధాలా అండగా నిలుస్తోంద అని పేర్కొంటూ పశు వైద్యులను శాలువాతో సత్కరించి మెమంటోలు అందజేయడం జరిగినది సేవా కమిటీ సభ్యులు గ్రామస్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వైద్య సిబ్బంది చేసిన కృషిని అభినందించారు

